కేంద్ర విద్యాశాఖ కార్యాలయంలో అగ్నిప్రమాదం

- **పేపర్ లీక్ వివాదాల సమయంలో ఘటన**

న్యూఢిల్లీ : పరీక్షా పేపర్ లీకేజ్ కారణంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్న తరుణంలో సోమవారం ఉదయం కేంద్ర విద్యాశాఖ కార్యాలయ భవనంలో అగ్నిప్రమాదం జరిగింది. కార్యాలయ భవనంలోని రెండో అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఐటిఒ పరిధిలో గల 'స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్' (ఎస్‌పిఎ) క్యాంపస్‌లో ఈ ప్రమాదం జరిగింది. వెంటనే ఢిల్లీ ఫైర్ సర్వీస్ అధికారులకు సమాచారం ఇవ్వగా.. 8 ఫైరింజన్లు స్పాట్ కు చేరుకున్నాయి. మంటలను అదుపు చేసేందుకు రెండుగంటలపాటు శ్రమించారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం కానీ, ఎవరికీ గాయాలు కానీ కాలేదని అధికారులు తెలిపారు. కార్యాలయంలోని సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు. ఈ ప్రమాదానికి కారణాలు ఇంకా తెలియరాలేదని, దీనిపై దర్యాప్తు జరుపుతున్నామని ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

నకిలీ గ్రామసభలు, సంతకాలతో బాక్సైట్ మైనింగ్ కు అనుమతులు

- **ఒడిషాలోని కోరాపుట్ అదాని సంస్థ బరితెగింపు**

భువనేశ్వర్ : బాక్సైట్ తవ్వకాల కోసం అదానీ అనుబంధ సంస్థ కళింగ అల్యూమినా లిమిటెడ్ కు నకిలీ గ్రామ సభలు, సంతకాలతో అధికారులు అనుమతులు ఇచ్చారని ఒడిషాలోని కోరాపుట్ జిల్లాలోని ప్రజలు విమర్శిస్తున్నారు. నాగేశ్వర్ అటవీ రిజర్వ్‌లోని బల్లా కొండ నుండి బాక్సైట్ తవ్వకాలకు అదానీ అనుబంధ సంస్థకు కళింగ అల్యూమినా లిమిటెడ్ కు అనుమతి ఇవ్వడం మోసపూరితంగా జరిగిందని ఆరోపిస్తున్నారు. కళింగ అల్యూమినా లిమిటెడ్ తో పంచాయతీ, జిల్లా అధికారులు కుమ్మక్కై ఈ అక్రమాలకు పాల్పడ్డారని బల్లా, బనూర్ గ్రామాలకు చెందిన గ్రామస్తులు చెబుతున్నారు. బాక్సైట్ మైనింగ్ కు అనుమతిస్తూ గ్రామ సభలు మోసపూరితంగా జరిగాయని, తవ్వకాలకు అనుమతినిచ్చే తీర్మానాల్లో సంతకాలు అన్నీ నకిలీవని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మరణించిన, పక్షవాతానికి గురైన, గాయపడిన తేదీ రోజున గ్రామసభకు హాజరుకాని గ్రామస్తుల ఫోర్జరీ సంతకాలను తీర్మానాల్లో ఫోర్జరీ చేశారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం తమకు సాంప్రదాయ హక్కులు ఉన్న 157.2 హెక్టార్ల అటవీ భూమిని మైనింగ్ కోసం మళ్లించడానికి అధికారులు ఈ విధంగా తెగించారని గ్రామస్తులు విమర్శించారు. ఫిబ్రవరి నెలలో పోలీసులకు సవివరంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఇంకా ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఈ విషయంపై కోరాపుట్‌లోని స్థానిక పోలీసులు, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయం స్పందించడం లేదు. అయితే ఒడిషాలోని రాయగడ, కలహాండి జిల్లాలకు చెందిన గ్రామస్తులు ఇలాంటి ఫిర్యాదునే చేస్తున్నారు. సిజిమాలి కొండలు, సమీపంలోని కుట్రుమాలి గనుల నుంచి బాక్సైట్ తవ్వకాలకు అనుమతుల కోసం నిర్వహించిన గ్రామసభ తీర్మానాలను సంతకాలను ఫోర్జరీ చేశారని గ్రామస్తులు ఆరోపించారు.

కాగా, కోరాపుట్ జిల్లాలో బల్లా హిల్ బాక్సైట్ నిల్వలను తవ్వడానికి కళింగ అల్యూమినా లిమిటెడ్ సంస్థకు డిసెంబర్ 2024లో పర్యావరణ మంత్రిత్వ శాఖ నుండి మొదటి దశ అటవీ అనుమతి లభించింది. అయితే, ఈ అనుమతి కోసం విధించిన కీలక షరతులలో అటవీ హక్కుల చట్టం కింద హక్కులను గుర్తించడం, ఆ చట్టం ప్రకారం అటవీ భూమిని మైనింగ్ కు మళ్లించడానికి సంబంధిత గ్రామ సభల నుండి సమ్మతి పొందడం వంటివి ఉన్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు ఈ విధంగా వ్యవహరించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ ఏడాది జనవరి 15న కోరాపుట్ జిల్లా అధికారులు జారీ చేసిన ఒక డాక్యుమెంట్ ప్రకారం అటవీ చట్టం కింద అటవీ ప్రాంతాలలో నివసించే షెడ్యూల్ తెగ, షెడ్యూల్ కుల గ్రామస్తుల హక్కులను గుర్తించి, పరిష్కరించడం ప్రక్రియలన్నీ పూర్తయ్యాయని, అలాగే బల్లా కొండలోని 157 హెక్టార్ల భూమిని బాక్సైట్ తవ్వకాల కోసం మళ్లించడానికి సంబంధిత గ్రామ సభలకు సమాచారం అందించి, వారి అంగీకారం కూడా తీసుకున్నారని తెలిపారు. బల్లా, అత్తొండ గ్రామ పంచాయతీల పరిధిలోని బల్లా మరియు బనూర్ గ్రామాల్లో 2025 అక్టోబర్ 9న గ్రామ సభను నిర్వహించామని, అనుమతులు లభించాయని అధికారులు చెప్పారు. అయితే ఆ రోజున జరిగిన గ్రామసభలు "బూటకమైనవి" అని, తీర్మానాలపై సంతకాలు వారంతా హాజరు కాలేదని, ఆ సంతకాలు అన్నీ నకిలీవేనని బనూర్, బల్లా గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామసభకు ముందు 24 గంటల కంటే తక్కువ వ్యవధిలోనే తమకు నోటీసు ఇచ్చారని, ఆ నోటీసులపై సంతకాలు తేదీ కూడా వేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు జిల్లా అధికారులకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.

కంప్యూటర్ బేస్డ్ తరహాలో మళ్లీ 'నీట్' కు సుప్రీం నో !

- **సెలవులు ముగిసిన తర్వాత విచారిద్దామంటూ వాయిదా**

న్యూఢిల్లీ : ప్రస్తుతమున్న పెన్ను - పేపర్ తరహాలో బదులుగా కంప్యూటర్ బేస్డ్ తరహాలో నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించేలా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ)ను ఆదేశించడానికి సుప్రీంకోర్టు సోమవారం తిరస్కరించింది. ఈ దశలో పరీక్ష నిర్వహణ తీరును మార్చడం వల్ల ఆచరణాత్మక ఇబ్బందులు తలెత్తుతాయని వ్యాఖ్యానించింది. పేపర్ లీకయిందని ఆరోపణల నేపథ్యంలో మే 3న నిర్వహించిన నీట్-యుజి 2026 పరీక్షను మే 12న కేంద్రం రద్దు చేసింది. అనంతరం సిబిఐ ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టింది. జూన్ 21న తాజా పరీక్షలు జరగాల్సి వుంది. పిటిషనర్ చేసిన అభ్యర్ధనను జస్టిస్ పి.ఎస్.నరసింహా, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన బెంచ్ తిరస్కరించింది. జూలై వరకు ఈ పిటిషన్ విచారణను వాయిదా వేసింది. ఈ పరీక్ష నిర్వహణకు సంబంధించి పలు ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ సుధాకర్ సింగ్ వేసిన పిటిషన్‌ను బెంచ్ విచారించింది. సిబిటి తరహాలో పరీక్ష నిర్వహిస్తే ఇక పేపర్ లీక్ అయ్యే సమస్య తలెత్తదని పిటిషనర్ వాదించారు. గతంలో కూడా ఇలాంటి అభ్యర్ధనలు వచ్చాయని తాము వాటిని తిరస్కరించామని బెంచ్ గుర్తు చేసింది. ఇంత తక్కువ కాల వ్యవధిలో పరీక్షను మళ్లీ నిర్వహించడంలో వుండే ఇబ్బందులను ప్రస్తావిస్తూ, వారికి వుండే ఒత్తిడిని దృష్టిలో పెట్టుకుని ఇలాంటి అంశాలను తోసిపుచ్చుతున్నట్టు బెంచ్ తెలిపింది. పేపర్ లీకయినప్పటికీ మళ్లీ పెన్ను పేపర్ తరహాలోనే పరీక్ష నిర్వహించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారా అని పిటిషనర్ తరఫు న్యాయవాది ప్రశ్నించగా, పరీక్షల నిర్వహణా అధికారులు ఎదుర్కొనే రవాణా పరమైన ఇబ్బందులను కూడా బెంచ్ ప్రస్తావించింది. అయినా పిటిషనర్ పట్టుబడుతుండడంతో తక్షణమే ఈ అంశాన్ని విచారించడానికి కోర్టు నిరాకరించింది. కోర్టు పాక్షిక పని దినాలు ముగిసిన తర్వాత దీనిని విచారణకు పెట్టాలని ఆదేశాలు జారీ చేసింది.

సెలవుల తర్వాత విచారిద్దామని బెంచ్ తెలిపింది. ఎన్‌టిఎ పనితీరుపై, పోటీ పరీక్షల నిర్వహణలో విశ్వసనీయతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని పిటిషనర్ పేర్కొన్నారు. సంస్కరణలు తీసుకురావాలని కోరుతూ దాఖలైన పెండింగ్‌లో వున్న పలు పిటిషన్లతో ఈ పిటిషన్‌ను కూడా కలిపారు. పేపర్ లీక్ వంటి ఆరోపణలతో ఇలా పరీక్షలు రద్దుచేయడం వల్ల లక్షలాదిమంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్రమైన మానసిక ఆందోళనలకు గురవుతున్నారని అంతకుముందు జస్టిస్ నరసింహ వ్యాఖ్యానించారు. కచ్చితమైన జవాబుదారీతనం కోర్టు నొక్కి చెప్పింది. కచ్చితమైన జవాబుదారీతనం వచ్చేవరకు ఇలాంటి సమస్యలను ఆపలేమని వ్యాఖ్యానించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వుండేందుకు తీసుకున్న చర్యలను తెలియచేయాల్సిందిగా కేంద్రాన్ని, ఎన్‌టిఎను బెంచ్ ఆదేశించింది.

కొలంబియా ఎన్నికల్లో ఎవరికీ దక్కని ఆధిక్యత

- **జూన్ లో రెండో దశ ఎన్నికలు**

బొగోటా : కొలంబియా అధ్యక్ష ఎన్నికల్లో ఎవ్వరికీ సంపూర్ణ మెజార్టీ లభించలేదు. దీంతో జూన్ లో రెండో దశ ఎన్నికలను నిర్వహించనున్నారు. ఆదివారం జరిగిన మొదటి దశ పోలింగ్ లో అబెరాల్డో డి లా ఎస్ప్రిల్లా కు 44 శాతం ఓట్లు, ఇవాన్ సెపెడాకు 41 శాతం ఓట్లు లభించాయి. అమెరికా అధ్యక్షుడైన ట్రంప్ అనుకూల అభ్యర్థిగా పేరున్న డి లా ఎస్ప్రిల్లా కు స్వల్ప ఆధిక్యం లభించినా, నిబంధనల ప్రకారం పోలైన ఓట్లలో కనీసం సగం ఓట్లను గెలుచుకోవడంలో విఫలం చెందారు. కాగా, ఈ ఎన్నికల్లో పోటీ పడిన మరో అభ్యర్థి ఇవాన్ సెపెడా ప్రస్తుత అధ్యక్షులు గుస్తావో పెట్రోకు మిత్రుడుగా పేరుంది. తొలి విడత ఎన్నికల ఫలితాలపై పెట్రో, సెపెడా సందేహాలు వ్యక్తం చేశారు. విదేశీ శక్తులు ఎన్నికల ఫలితాలను తారుమారు చేశాయని, లక్షలాది ఓట్లను తారుమారు చేశారని విమర్శించారు. కాగా, 'ఈ కొలంబియా అధ్యక్ష ఎన్నికలు కేవలం మాకే కాదు, మొత్తం లాటిన్ అమెరికాకే ముఖ్యమైనవి`` అని ని ఆదివారం పోలింగ్ లో పాల్గొన్న 62 ఏళ్ల సామాజిక శాస్త్రవేత్త జువాన్ అసివెడో తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జలవనరుల శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ నోటీసు

నం. 09/2026-27, తేది : 27.05.2026

గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం, రేవేంద్రపాడు వద్ద కె.డబ్ల్యూ బ్యాంక్ కాలువ హెడ్ స్లూయిస్ దిగువ భాగంలో ఉన్న రిటైనింగ్ వాల్ మరమ్మత్తులు మరియు పునరుద్ధరణ పనులు చేయుటకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. అంచనా వ్యయం : రూ.61.26 లక్షలు. టెండరు షెడ్యూల్ ని ది.29.05.2026, మ.1.30 గం.ల నుండి https://tender.apeprocurement.gov.in లో డౌన్లోడ్ చేసుకోవచ్చును.

సం/- పర్యవేక్షక ఇంజనీరు,
ఇరిగేషన్ సర్కిల్, గుంటూరు

DIPRNo: 20500/CL/ADVT/1/1/2021-22

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జలవనరుల శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ నోటీసు

సంఖ్య : 01/2026-27, తేది : 29.05.2026

పని పేరు : నాగార్జున సాగర్ ఎడమ బ్రాంచ్ కాలువ పరిధిలో ఉన్న 21వ ఎమ్‌బిసి లోని కెఎమ్ 117.007 వద్ద క్రాస్ రెగ్యులేటర్ కోసం గేట్లు మరియు హోయిస్ట్‌ల భర్తీకి సంబంధించిన. **పని విలువ** : రూ.68.09 లక్షలు. టెండర్లు డాక్యుమెంట్లు లభ్యమగు తేది : 04.06.2026, ఉ.11.00 గం.ల నుండి. మిగతా వివరాలకు ఇ మార్కెట్ ప్లేస్ : www.tender.apeprocurement.gov.in లో చూడగలరు.

సం/- పర్యవేక్షక ఇంజనీరు,
పులిచింతల ప్రాజెక్ట్ సర్కిల్, విస్సన్నపేట.

DIPRNo: 20499/CL/ADVT/1/1/2021-22

(See Regulation-15 (1)(a))/16(3)
DEBTS RECOVERY TRIBUNAL VISHAKHAPATNAM
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

Case No.: O.A. No. 715 OF 2021

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

M/s. ASSET RECONSTRUCTION COMPANY (INDIA) LTD. (ARCIL)
AND
M/s. DNR BROTHERS & another

To,
D1. **M/S. DNR BORTHERS, REP. BY ITS MANAGING PARTNER, MR. VENKATA SUBBA RAO DASARI,** No.59A-9-11, Sai Baba Temple Road, Shirdi Nagar, Near Vidhyut Colony, Vijayawada, Andhra Pradesh-520008.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS, **OA/715/2021** was listed before Hon'ble Presiding Officer/ Registrar on 03.07.2026 WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.1,48,36,455.99** application along with copies of documents etc. annexed). In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:- **(i)** to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; **(ii)** to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application; **(iii)** you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties **(iv)** you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; **(v)** you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **03.07.2026 at 10:30 A.M.** failing the application shall be heard and decided in your absence.
Given under my hand and the seal of this Tribunal on this date: **20-05-2026**

Signature of the Officer
Authorized to issue summons

IndusInd Bank Limited
సమోధిత కార్యాలయం : నం.25, స్టీపుల్ రీచ్, ఎ బ్లాక్, మూడవ అంతస్తు, కేథడ్రల్ రోడ్, గోపాలపురం, చెన్నై - 600 001। వెబ్‌సైట్: www.indusind.com

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రత్యామ్నాయ సేవా నోటీసు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002) యొక్క రూల్ 3(1) క్రింద బహిరంగ ప్రకటన

ఇండస్ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ (ఐబిఎల్) నుండి వారు పొందిన రుణ సౌకర్యాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. సంబంధిత ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం, వారి రుణ సౌకర్యం బ్యాంకు పుస్తకాలలో నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడింది. ఆ తర్వాత, బ్యాంక్ క్రింద పేర్కొన్న సంబంధిత రుణగ్రహీతలకు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (సర్ఫేసీ యాక్ట్)లోని సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసులను జారీ చేసింది. సదరు రుణగ్రహీతల చివరిగా తెలిసిన చిరునామాలకు, తద్వారా ఆయా డిమాండ్ నోటీసు(ల)లో పేర్కొన్న మొత్తాలను, ఆయా నోటీసు(ల) తేదీ నుండి 60 రోజులలోపు, క్రింద ఇవ్వబడిన వివరాల ప్రకారం, చెల్లించమని వారిని కోరుతూ మరియు డిమాండ్ చేస్తూ, అంతేకాకుండా, క్రింద పేర్కొన్న మొత్తంపై ఒప్పంద రేటు ప్రకారం అదనపు వడ్డీని మరియు సదరు డిమాండ్ నోటీసులలో పేర్కొన్న విధంగా అనుబంధ ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైనవాటిని కూడా చెల్లించవలసిందిగా కోరుతున్నాము. అయితే, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సర్ఫేసీ రూల్స్) లోని రూల్ 3 ప్రకారం ఈ ప్రచురణ ద్వారా కూడా మేము ఈ సేవను అందిస్తున్నాము:

రుణ ఖాతా నెం: AVW00413N; ఎన్‌పిఎ తేదీ: 05-జనవరి-26; 13 (2) నోటీసు తేదీ: 27/05/2026; 14/01/2026 నాటికి డిమాండ్ మొత్తం రూ. 5,05,42,199.58 పైసలు (ఐదు కోట్ల ఐదు లక్షల నలభై రెండు వేల నూట తొంభై తొమ్మిది రూపాయలు మరియు యాభై ఎనిమిది పైసలు మాత్రమే), రుణగ్రహీత: **శ్రీ. పసుపులేటి వెంకట రామారావు** (మరణించిన), శ్రీ. పసుపులేటి కృష్ణారావు కుమారుడు, డి. నెం. 30-20-1/3, కోటిలింగం వీధి, రామ్‌కోర్ షోరూమ్ ఎదురుగా, సీతారాంపురం, మాచవరం, విజయవాడ (అర్బన్), కృష్ణా - 520 004, ఆంధ్రప్రదేశ్. సహ-రుణగ్రహీత - 1 / మరణించిన **శ్రీ. పసుపులేటి వెంకట రామారావు** యొక్క చట్టపరమైన వారసుడు :- శ్రీమతి. పసుపులేటి వెంకట రామారావు భార్య శ్రీమతి. పసుపులేటి శ్రీ లక్ష్మి, డి. నెం. 30-20-1/3, కోటిలింగం వీధి, రామ్‌కోర్ షోరూమ్ ఎదురుగా, సీతారాంపురం, మాచవరం, విజయవాడ (పట్టణ), కృష్ణా - 520 004, ఆంధ్రప్రదేశ్. **2. శ్రీ. పసుపులేటి వెంకట కృష్ణ** ధీరజ్ తండ్రి. శ్రీ. పసుపులేటి వెంకట రామారావు, డి. నం. 30-20-1/3ఎ, డి కె లింగం వీధి, చుట్టుగుంట, విజయవాడ (పట్టణ), కృష్ణా - 520 002, ఆంధ్రప్రదేశ్. **3. మెసర్స్. శ్రీ సాయి ట్రాన్స్‌పోర్ట్ దాని యజమాని శ్రీ. పసుపులేటి వెంకట రామారావు (మరణించిన),** డి. నం. 30-20-1/3, కోటిలింగం వీధి, రామ్‌కోర్ షోరూమ్ ఎదురుగా, సీతారాంపురం, మాచవరం, విజయవాడ (పట్టణ), కృష్ణా - 520 004, ఆంధ్రప్రదేశ్. **4. మరణించిన వ్యక్తి యొక్క తెలిసిన మరియు తెలియని, చట్టపరమైన వారసుడు శ్రీ. పసుపులేటి వెంకట రామారావు** డి. నం. 30-20-1/3, కోటిలింగం వీధి, రామ్‌కోర్ షోరూమ్ ఎదురుగా, సీతారాంపురం, మాచవరం, విజయవాడ (పట్టణ), కృష్ణా - 520 004, ఆంధ్రప్రదేశ్

ఆస్తి వివరణ: భవనంతో కూడిన ఆ భూమి యొక్క ఆ భాగం మరియు పార్శిల్ విస్తీర్ణత 620 చదరపు గజాల (518-40 చదరపు మీటర్లు) స్థలం, దానిలో ఆర్.సి.సి. మరియు ఎ.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఆర్.సి.సి రూఫ్ ఉన్న మొదటి అంతస్తు భవనంతో పాటు, డోర్ నెం. 30-20/1-3, 30-20/1-3ఎ, కొత్త మూల్యాంకనం నెం. 195519, 195520, పాత మూల్యాంకనం నెం. 24435సి, 24435సి/1 కలిగియున్నది.తదుపరి వార్డు నెం. 23, కొత్త మునిసిపల్ వార్డ్ నం. 27, పాత మునిసిపల్ వార్డ్ లేదు. 23, ఆర్.ఎస్.నం. 160/1ఎ1, దామెర్ల కోటిలింగం వీధి, సీతారాంపురం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ-రిజిస్ట్రార్, కృష్ణా జిల్లా,. సరిహద్దు: తూర్పున: మున్సిపల్ రోడ్డు, దీనిని దామెర్ల కోటి లింగం అని పిలుస్తారు దక్షిణంగా: పట్టెబోయెన నాగయ్య గారి ఆస్తి పడమరగా: మల్లంపతి సోమయ్య గారి ఆస్తి ఉత్తరాన: మల్ల అజంతా అల్లోరా గారి ఆస్తి ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు, జారీ చేయబడిన సంబంధిత డిమాండ్ నోటీసులలో మరింత వివరంగా పేర్కొన్న బకాయి మొత్తాన్ని, దానిపై అదనపు వడ్డీతో పాటు ఖర్చులు, ఛార్జీలు, వ్యయాలు మొదలైనవాటిని కూడా చెల్లించాలని మేము ఇందుమూలంగా రుణగ్రహీతను కోరుతున్నాము. అలా చేయడంలో విఫలమైతే మేము పైన పేర్కొన్న హామీ ఆస్తి(లు)/స్థిరాస్తి(ల)పై సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు వర్తించే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడానికి స్వేచ్ఛ కలిగి ఉంటాము, ఇందులో భాగంగా హామీ ఆస్తిని స్వాధీనం చేసుకోవడం మరియు అమ్మడం వంటివి ఉంటాయి, ఈ చర్యలు పూర్తిగా సదరు రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/చట్టపరమైన వారసులు(లు)/ చట్టపరమైన ప్రతినిధి(లు) యొక్క నష్టభయంపై, వారి సొంత ఖర్చు మరియు పరిణామాలకు లోబడి ఉంటాయి.
సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, మీరందరూ బ్యాంకు యొక్క ముందస్తు లిఖితపూర్వక అనుమతి లేకుండా పైన పేర్కొన్న హామీ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతర మార్గాల ద్వారా బదిలీ చేయడం నిషేధించబడింది అని దయచేసి గమనించండి. మీరు సదరు విభాగాన్ని ఉల్లంఘించినట్లయితే, సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 29 క్రింద నిర్దేశించబడిన శిక్షా నిబంధనలు మరియు/లేదా ఈ విషయంలో ఏదైనా ఇతర చట్టపరమైన నిబంధనలు వర్తిస్తాయి.
దయచేసి గమనించండి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) ప్రకారం, అమ్మకం లేదా బదిలీ కోసం నిర్ణయించిన తేదీకి ముందు ఎప్పుడైనా ఐబిఎల్ యొక్క బకాయిలు ఐబిఎల్ భరించిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో కలిపి ఐబిఎల్‌కి సమర్పించబడితే, హామీగా ఉన్న ఆస్తిని ఐబిఎల్ అమ్మడం లేదా బదిలీ చేయడం జరగదు, మరియు ఆ హామీగా ఉన్న ఆస్తి బదిలీ లేదా అమ్మకం కోసం ఐబిఎల్ ద్వారా ఎటువంటి తదుపరి చర్య తీసుకోబడదు.

తేది: 01.06.2026, ప్రదేశం: కృష్ణా — **అధికృత అధికారి, ఇండస్ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ తరపున**

కెనరా బ్యాంక్ Canara Bank
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట ''చట్టం''గా పరిగణించబడును) ప్రకారం **కెనరా బ్యాంక్,** ARM **బ్రాంచ్, విజయవాడ** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీతలు : 1) శ్రీ మోటేపల్లి రవి కుమార్ (ఋణగ్రహీత & తనఖాదారు), తండ్రి: మోటేపల్లి వెంకటేశ్వరరావు, 2) శ్రీమతి మోటేపల్లి సునీత, భర్త: ఎమ్. రవి కుమార్** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ.29,75,427.17 (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై ఐదు వేల నాలుగు వందల ఇరవై ఏడు రూపాయల పదిహేడు పైసలు మాత్రమే)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు వడ్డీ మరియు ఇతర ఖర్చులుతో కలిపి చెల్లించవలసినదిగా కోరుతూ **తేదీ.13.03.2026 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **29.05.2026 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత & యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్** వారికి చెల్లించవలిసిన బకాయి **రూ.30,25,309.80 (అక్షరాల ముప్పై లక్షల ఇరవై ఐదు వేల మూడు వందల తొమ్మిది రూపాయల ఎనభై పైసలు మాత్రమే)** అదే క్రమంలో మరియు వడ్డీ + ఇతర ఖర్చులుతో కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:

ఎ-షెడ్యూల్: కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రేషన్ ఏరియా, SRO నున్న, విజయవాడ రూరల్ మండలం, అంబాపురం గ్రామ పంచాయితీ ఏరియా మరియు ఆర్ ఎస్ నెం.98/3 (ప్లాట్ నెం.9) వద్ద గల విస్తీర్ణం 133.33 చ॥గ॥లు లేదా 111.48 చ॥మీ॥ల రెసిడెన్షియల్ స్థలం. **హద్దులు: తూర్పు:** 33 అ॥ల వెడల్పు గల రోడ్డు (20 అ॥లు), **దక్షిణం:** ముక్కమాల రామస్వామి గారి ఆస్తి (60 అ॥లు), **పడమర:** ఫుడ్ కార్పొరేషన్ వారి ఆస్తి (20 అ॥లు), **ఉత్తరం:** వరిగంజి రామకోటి ప్రభాకరరావు గారి ఆస్తి.

బి-షెడ్యూల్: ఎ-షెడ్యూల్ నందు చెప్పబడిన అంబాపురం గ్రామం, ఆర్ ఎస్ నెం. 98/3 వద్ద గల విస్తీర్ణం 133.33 చ॥గ॥లు లేదా 111.48 చ॥మీ॥ల రెసిడెన్షియల్ స్థలంలోని బిల్డర్ ద్వారా గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తుల నిర్మాణంతో కలదు. ఇందులో భాగంగా గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నందు విస్తీర్ణం 44.44 చ॥గ॥లు లేదా 37.15 చ॥మీ॥లు నిర్దిష్టపరచని ఉమ్మడి హక్కులుతో కలదు. ఈ ఫ్లాట్ 1000-0 చ॥అ॥ల ప్లింత్ ఏరియా + 60-0 చ॥అ॥ల కామన్ ఏరియా + గ్రౌండ్ ఫ్లోర్‌లోని 20-0 చ॥అ॥ల టూ వీలర్ పార్కింగ్ స్థలంతో బి-షెడ్యూల్‌గా పరిగణించబడుతుంది. **హద్దులు: తూర్పు:** మెట్లు, కామన్ కారిడార్ మరియు పార్కింగ్, **దక్షిణం:** ముక్కమాల రామస్వామి గారి ఆస్తి, **పడమర:** ఫుడ్ కార్పొరేషన్ వారి ఆస్తి, **ఉత్తరం:** వరిగంజి రామకోటి ప్రభాకరరావు గారి ఆస్తి.

టైటిల్ హోల్డర్ : శ్రీ మోటేపల్లి రవి కుమార్

తేది: 29.05.2026, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
లబ్బీపేట శాఖ, డోర్ నెం.39-10-5, వి.యస్.ఆర్ టవర్స్, లబ్బీపేట, విజయవాడ-10 ఫోన్ : 8928903431 మెయిల్ :ubin0803430@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం ఆస్థుల అమ్మకపు ప్రకటన, స్థిరాస్తుల అమ్మకమునకు సంబంధించి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం.

ఇందుమూలముగా సాధారణ ప్రజానికానికి తెలియచేయునది ఏమనగా ఋణగ్రహీతలకు మరియు హామీదారులకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లబ్బీపేట శాఖ కు తనఖా పెట్టినారు, ఈ క్రింది ఉదహరించిన ఆస్తిని ఆధికృత అధికారి అయిన దిగువ సంతకందారు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు స్వాధీనం చేసుకున్నారు, మీరు బ్యాంకుకు **ది.26-05-2026** తేది నాటికి బకాయి పడిన సొమ్ము **రూ.26,31,015.87** పై (అక్షరాల ఇరవై ఆరు లక్షల ముప్పై ఒక వేల పదిహేను రూపాయలు మరియు ఎనభై ఏడు పైసలు మాత్రమే) మరియు వడ్డీ, ఇతర ఖర్చులు తిరిగి చెల్లించనందున **ది.14-07-2026** తేదిన అధికృత అధికారి అయిన దిగువ సంతకందారు ఇ-వేలం ద్వారా ఆస్తులను అమ్ముటకు నిర్ణయించడమైనది. "ఎక్కడ ఏది ఉన్నదో అది" "ఎలా ఉన్నదో అలా " "అక్కడ ఏది ఉంటే అది" అనే ప్రాతిపదికన అమ్మబడును.

ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: **1) శ్రీ తిరుమలశెట్టి సురేష్ కుమార్,** తండ్రి: సత్యనారాయణ, **2) శ్రీమతి తిరుమలశెట్టి రాణి,** భర్త: సురేష్ కుమార్, డి.నెం.48-13-3, 3వ ఫ్లోర్, ఫ్లాట్ నెం. 403, కనకదుర్గా నగర్, రోడ్ నెం.2, రామచంద్ర నగర్, విజయవాడ-520008.

స్థిరాస్థి వివరములు: షెడ్యూలు-1: కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, కనకదుర్గా నగర్, రోడ్ నెం.2, రామచంద్ర నగర్, ఆర్.యస్ నెం. 366/2ఎ, డోర్ నెం.48-13-3, ఫ్లాట్ నెం. 403, 3వ ఫ్లోర్, సాయి కార్తిక్ పార్క్ వ్యూ అపార్ట్‌మెంట్ మొత్తం 2215.10 చ॥గ॥లలో 41.70 చ॥గ॥ల అవిభాజ్యపు భాగం. దీనికి హద్దులు: **తూర్పు:** మున్సిపల్ కార్పోరేషన్ రోడ్, **దక్షిణం:** ఇతరుల ఆస్తి, **పడమర:** నల్లూరు కాశీ విశ్వేశ్వరరావు గారి ఆస్తి, **ఉత్తరం:** నల్లూరి సుబ్బారావు గారి ఆస్తి. షెడ్యూలు-2: పైన పేర్కొన్న షెడ్యూల్-1లో, "సాయి కార్తిక్ పార్క్ వ్యూ అపార్ట్‌మెంట్" పేరు మరియు శైలిలో నిర్మించబడిన అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెం. 403, 3వ ఫ్లోర్, ఫ్లాట్ నెం. 403, కనకదుర్గా నగర్, రోడ్ నెం.2, రామచంద్ర నగర్. దీనికి హద్దులు: **తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:**ఓపెన్ టు స్కై. పైన తెలిపిన హద్దులలో 1152.20చ॥అ॥ల ప్లింత్ ఏరియా కామన్ ఏరియా (245.00 చ॥అ॥) మరియు 142.00 చ॥అ॥ల పార్కింగ్ ఏరియా అన్ని సౌకర్యములు కలిగి ఉన్నది.

రిజర్వు ధర రూ. 44,46,000/- — ధరావత్తుధర రూ. 4,44,600/-

ఆస్థి అమ్మకం యొక్క నియమ నిభంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ www.unionbankofindia.co.in https://baanknet.com నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్థి పరిశీలన కోసం అధీకృత అధికారి/చీఫ్ మేనేజర్‌ను సంప్రదించగలరు. ఫోన్: 9440030202 (BM), 9676844417 (M), బ్రాంచ్ మెయిల్ ఐడి: ubin0803430@unionbankofindia.bank నందు చూడగలరు.

తేది : 26-05-2026
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank శాఖా కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్. 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హోసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూరు - 560068.

దిగువసంతకందారు ఐసిఐసిఐ బ్యాంకు అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపల దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్తి దిగువ సంతకందారుడు లాంఛనాప్రాయంగా స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర సం.	రుణగ్రహీత(లు) పేరు/ లోన్ ఖాతా నంబరు	ఆస్తి వివరణ/లాంఛానాప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	వాసవి ఫెర్టిలైజర్స్, కె. చంద్ర శేఖర్ & కె. ధనలక్ష్మి/ప్రతినిధి కె. చంద్ర శేఖర్, నెం. 14-1-213 మార్కెట్ సెంటర్, వినుకొండ రోడ్, మార్కెట్ సెంటర్, నరసరావుపేట, గుంటూరు-522601/ '067905017743	ఆస్తి 1: ఎస్.ఆర్.ఓ., డి.ఆర్.ఓ. నరసరావుపేట, మున్సిపల్ పరిధి. పాత వార్డు సంఖ్య 3, కొత్త వార్డు సంఖ్య 12. పాత సర్వే డి.నెం.: 355/A, T.S. నెం.: 1346. పాత డి. నెం.: 133, కొత్త ఇంటి సంఖ్య 7-9-3/1. అసెస్‌మెంట్ సంఖ్య 3888. 53.52 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం మరియు దానిపై ఉన్న నిర్మాణం. సరిహద్దులు: తూర్పు - మున్సిపల్ రోడ్డు (16.9 అడుగులు); దక్షిణం - విక్రేత యొక్క మిగిలిన స్థలం (45.6 అడుగులు); పడమర - విక్రేత ఇల్లు (16.9 అడుగులు); ఉత్తరం - కె. పుల్లారావు (45.6 అడుగులు). లాంఛానాప్రాయ స్వాధీనత తేది: 29 మే 2026.	February 27,2026/ Rs. 45,80,176.98/-	గుంటూరు

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : జూన్ 02, 2026, ప్రదేశం : గుంటూరు — భవధీయులైన అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంకు లిమిటెడ్ తరుపున.

SWARNA SECURITIES LIMITED
Regd. Office: II Floor, Swarnalok Complex, Governorpet, Vijayawada, Andhra Pradesh, India, 520002,
CIN: L52520AP1990PLC011031 | Website: https://swarnasecurities.com Contact No.: + 91 0866-2575928 |
Email ID: swarnasecurities@rediffmail.com

31 మార్చి, 2026తో ముగిసిన త్రైమాసికం మరియు వార్షికం కొరకు ఆడిట్ చేసిన ఆర్థిక ఫలితాల సంగ్రహం

క్ర సం.	వివరాలు	కన్సాలిడేటెడ్ – ముగిసిన త్రైమాసికం 31-03-2026 ఆడిట్ అయినవి	31-12-2025 ఆడిట్ కానివి	31-03-2025 ఆడిట్ అయినవి	ముగిసిన వార్షికం (రూ.లక్షలలో) 31-03-2026 ఆడిట్ అయినవి	31-03-2025 ఆడిట్ అయినవి
1.	కార్యకలపాల నుండి మొత్తం ఆదాయం (నికరం)	35.55	34.93	37.48	143.85	143.09
2	కాలానికి నికర లాభం/(నష్టం) (పన్ను ముందు, మినహాయించిన మరియు/ లేదా అసాధారణ అంశములు)	6.30	29.97	27.73	78.06	100.64
3	పన్ను ముందు కాలానికి నికర లాభం/(నష్టం) (మినహాయించిన మరియు/ లేదా అసాధారణ అంశములు తరువాత)	6.30	29.97	27.73	78.06	100.64
4	పన్ను తరువాత కాలానికి నికర లాభం/(నష్టం) (మినహాయించిన మరియు/ లేదా అసాధారణ అంశములు తరువాత)	2.94	24.97	18.93	61.70	80.99
5	ఈ కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (ఈ కాలానికి ఇమిడియున్న లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	2.94	24.97	18.93	61.70	80.99
6	ఈక్విటీ వాటా మూలధనం	300.00	300.00	300.00	300.00	300.00
7	ఇతర ఈక్విటీ (ఇంతకుమునుపు సంవత్సరం బ్యాలన్స్‌షీట్‌లో చూపించిన పునర్మదింపు రిజర్వులు మినహాయించినవి)	-	-	-	29.96	29.96
8	షేరుకు ఆదాయం (అసాధారణ అంశాలకు ముందు) (ప్రతిది రూ.10/-) (ఎ) బేసిక్ (రూ.లో)	0.10	0.83	0.63	2.06	2.70
	(బి) డైల్యూటెడ్ (రూ.లో)	0.10	0.83	0.63	2.06	2.70
9	షేరుకు ఆదాయం (అసాధారణ అంశాల తర్వాత) (ప్రతిది రూ.10/-) (ఎ) బేసిక్ :	0.10	0.83	0.63	2.06	2.70
	(బి) డైల్యూటెడ్ :	0.10	0.83	0.63	2.06	2.70

గమనిక:
1. పైన పేర్కొన్న ఫలితాలను ఆడిట్ కమిటీ సమీక్షించి సిఫార్సు చేసింది, అలాగే మంగళవారం, 7 మే, 2025న జరిగిన సమావేశంలో కంపెనీ డైరెక్టర్ల బోర్డ్ వీటిని ఆమోదించింది.
2. సెబి (లిస్టింగ్ మరియు ఇతర బహిర్గత అవసరాలు) రెగ్యులేషన్స్, 2015, యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌లతో ముగిసిన త్రైమాసిక/వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మేట్ ఎగువన ఉంది. త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి ఫార్మేట్ స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్ www.swarnasecurities.com అందుబాటులో ఉంటుంది.

స్వర్ణ సెక్యూరిటీస్ లిమిటెడ్ బోర్డు ఆదేశానుసారం
సం/-
శ్రీ.ఎమ్. మురళీ కృష్ణ
మేనేజింగ్ డైరెక్టర్

సంపూర్ణ ఆర్థిక వివరాల కోసం ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

ప్రదేశం: విజయవాడ
తేది: 30.05.2026

पंजाब नैशनल बैंक punjab national bank
(A Government of India Undertaking)
సాంబ చెన్నై, 4వ అంతస్తు, పి.ఎన్.బి టవర్స్, 46-49/ నెం.46-49, రాయపేట హై రోడ్, చెన్నై-14.
ఫోన్: 28112261-90; ఇమెయిల్: zs8341@pnb.bank.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు విక్రయ నోటీసు

స్థిరాస్తుల అమ్మకం కోసం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) మరియు 9(1) కింద సాధారణ ప్రజలకు ఇ-వేలం అమ్మకం నోటీసు.

సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు), తాకట్టుదారు(లు)కు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన 13.05.2024 మరియు 15.02.2025 తేదీల డిమాండ్ నోటీసుల ప్రకారం రుణగ్రహీత సురక్షిత రుణదాతలకు చెల్లింపు చేయడంలో విఫలమైన తరువాత, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సహా కన్సార్టియం బ్యాంకుల తరపున మరియు వాటి కోసం పంజాబ్ నేషనల్ బ్యాంక్, సురక్షిత రుణదాత యొక్క అధీకృత అధికారి 07.05.2026న నిర్మాణాత్మక/లాంఛనప్రాయ స్వాధీనాన్ని తీసుకున్న, సురక్షిత రుణదాతలకు తాకట్టు/చార్జ్ చేయబడిన క్రింద వివరించబడిన స్థిరాస్తులను, క్రింద పేర్కొన్న మొత్తాన్ని వసూలు చేయడం కోసం, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన 13.05.2024 మరియు 15.02.2025 తేదీల డిమాండ్ నోటీసుల ప్రకారం రుణగ్రహీత సురక్షిత రుణదాతలకు చెల్లింపు చేయడంలో విఫలమయ్యారు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా మెసర్స్. విజయ్ నిర్మాణ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఎన్‌పిఎ ఖాతాలో క్రింద పేర్కొన్న రుణగ్రహీత(లు), తాకట్టుదారు(లు) నుండి 15/07/2026న "ఉన్నది ఉన్నట్లుగా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏది ఉంటే అది" అనే ప్రాతిపదికన అమ్మబడును.

క్ర. సం.	శాఖ పేరు / ఖాతా పేరు / రుణగ్రహీత/హామీదారుల ఖాతా యొక్క పేరు మరియు చిరునామా	స్థిరాస్తుల వివరణ తాకట్టు పెట్టిన/ యజమాని పేరు(ఆస్తి(ల)పై తాకట్టు పెట్టినవారు)	ఎ) సర్ఫేసీ చట్టం 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు తేదీ బి) బకాయి ఉన్న మొత్తం సి) సర్ఫేసీ చట్టం 2002లోని సెక్షన్ 13(4) ప్రకారం స్వాధీన నోటీసు తేదీ డి) స్వాధీన స్వభావం లాంఛనాప్రాయం/ భౌతిక/ నిర్మాణాత్మక	ఎ)రిజర్వ్ ధర బి) ఇఎమ్‌డి సి) బిడ్ పెంపుదల మొత్తం	ఎ) ఇఎమ్‌డి మొత్తం బి) ఇ-వేలం తేదీ/ సమయము	సురక్షిత రుణదాతలకు తెలిసిన భారాల వివరాలు
1.	మెసర్స్. విజయ్ నిర్మాణ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్. శ్రీమతి. సూరపనేని సింధు, భర్త. శ్రీ బొబ్బా ధర్మతేజ, నివాసం ఫ్లాట్ నెం.168, ఫేజ్ నెం.2, కమ్లాపురి కాలనీ, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ.	ఎస్ఆర్ నెం. ఎన్‌టిఎస్ నం.318 కొలత వున్న మొత్తం ఆస్తి 309.58 చదరపు గజాలు కొత్త డోర్ నెం. 41-20/1-66, పాత డి.నెం.41-20-46/1, కృష్ణలంక గ్రామం, రెవెన్యూ వార్డ్ నెం.10/ బ్లాక్ నెం.10, గుంటూరు వారి వీధి, మున్సిపల్ వార్డ్ నం.34, విజయవాడ అర్బన్, విజయవాడ సెంట్రల్ (ఎం), ఎన్టీఆర్ జిల్లా, పిన్ కోడ్-520001. ఉత్తరం: విష్ణుభోటియా జగన్ల ఆస్తి దక్షిణం: సజ్జా వీభద్రరావు ఆస్తి, తూర్పు: మున్సిపల్ రోడ్డు, పడమర: ఎం దత్తరయ్య ఆస్తి.	ఎ) 13.05.2024 మరియు 15.02.2025 బి) 31.01.2025 నాటికి రూ.211,39,09,463.17 మరియు రూ.92,14,70,366.06 అదనపు వడ్డీ మరియు ఛార్జీలతో సహా. సి) 07.05.2026 డి) లాంఛనాప్రాయం	Rs.1,89,00,000/- Rs.18,90,000/- Rs.1,00,000/-	ఎ) సాయంత్రం 5.00 గంటలకు లేదా అంతకు ముందు 14-07-2026 మరియు బి) 15-07-2026 ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు	ఎటువంటి ఆటంకాలు లేవు అధికారిక అధికారికి మాత్రమే బాగా తెలుసు. బిడ్డింగ్ చేసేవారు, బిడ్ వేయడానికి ముందు తమ స్వంత పరిశీలనను నిర్వహించవలసిందిగా కోరడమైనది.

నిబంధనలు మరియు షరతులు:- ఈ అమ్మకం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లో నిర్దేశించిన నిబంధనలు మరియు షరతులకు, మరియు ఈ క్రింది అదనపు షరతులకు లోబడి ఉంటుంది:
1. ఆస్తులు "ఉన్నది ఉన్నట్లుగా", "ఏది వుందో అలాగే" మరియు "ఏదైతే వుందో అలాగే" అనే ప్రాతిపదికన అమ్మబడుతున్నాయి.
2. పైన పేర్కొన్న షెడ్యూల్‌లో నిర్దేశించబడిన హామీ ఆస్తుల వివరాలు అధీకృత అధికారికి తెలిసినంత వరకు పేర్కొనబడ్డాయి, కానీ ఈ ప్రకటనలోని ఏదైనా పొరపాటు, తప్పుడు ప్రకటన లేదా లోపానికి అధీకృత అధికారి బాధ్యత వహించరు.
3. ఈ అమ్మకం, https://baanknet.com వెబ్‌సైట్‌లో అందించబడిన ఇ-వేలం వేదిక ద్వారా, కింద సంతకం చేసిన వారిచే 15.07.2026 తేదీన ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు నిర్వహించబడుతుంది.
4. అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నియమ నిబంధనల కోసం, దయచేసి https://baanknet.com మరియు www.pnbindia.in ను చూడండి.

తేది: 30.05.2026, ప్రదేశం: చెన్నై — సం/-(జి.జయకర్ రావ్) అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్- సెక్యూర్డ్ క్రెడిటార్

సర్ఫేసీ చట్టం, 2002లోని నియమం 8(6) మరియు నియమం 9(1) కింద చట్టబద్ధమైన అమ్మకం నోటీసు